## పట్టణంలో.."స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం..!



**సత్తెనపల్లి,అక్టోబర్ 18(లక్ష్యం న్యూస్):**
"స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక సుగాలని కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ నంబూరు ఆనంద్ కుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం విజయ సారధి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని సందేశాలు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి...

- మెమో 12 14 రద్దు చేయాలి..
- కోటి సంతకాలు సేకరిస్తున్న కార్మికులు....





**సత్తెనపల్లి,అక్టోబర్ 18(లక్ష్యం న్యూస్):**
భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు నిలిపివేస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన మెమో 12 14 రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు అవ్వారు ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భవన నిర్మాణ కార్మికుల తో కోటి సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పంపాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను కార్మికులకు అమలు చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేదని, బడ్జెట్లో డబ్బులు కేటాయించాల్సిన అవసరం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు కు తాము సభ్యత్వం రూపంలో చెల్లించిన డబ్బులు కోట్లాది రూపాయలు ఉన్నాయని అదే విధంగా భవన నిర్మాణ కార్మికులు నిర్మించిన అపార్ట్మెంట్లు, ప్రభుత్వ బిల్డింగులు, వంతెనలు, ఫ్లైఓవర్లు,భారీ కట్టడాలకు బిల్డర్లు చెల్లించిన 1% బిల్డింగ్ సెస్సు 2900 కోట్ల రూపాయలు వసూలు అయి ఉన్నాయని, ఇంకా వసూలు కావాల్సింది వందలాది కోట్ల రూపాయలు ఉన్నదన్నారు. గత ప్రభుత్వం ఆ డబ్బులను ఇతర సంక్షేమ పథకాలకు ఖర్చుపెట్టి భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నాయకులు తాము అధికారంలోకి వస్తే 12 14 మెమోను రద్దుచేసి సంక్షేమ పథకాలను పునర్దిస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం న్నర దాటుతున్న గాని భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ... పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) కోటి సంతకాలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పంపించాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు కోట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జి సాల్మన్ రాజు, కార్మికులు గొట్టం ఏడుకొండలు, పసుపులేటి చిన్నా, స్వామి, పుట్ట నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రపంచగాన దినోత్సవం



తెనాలి అక్టోబర్18(లక్ష్యంన్యూస్)ప్రపంచ గాన దినోత్సవ సందర్భంగా గానం మనసును స్పృశిస్తే ఉల్లాసాన్ని కలిగిస్తుందని ఉత్తేజాన్ని నింపుతుందని మానసిక ఆనందాన్ని ఇస్తుందని ఒత్తిడిని తగ్గిస్తుందని చక్కని ఆరోగ్యాన్నిస్తుందని సంగీత ఉపాధ్యాయులు గౌరావజ్జుల ఆంజనేయ శాస్త్రి తెలియజేశారు.శనివారం విద్యార్థులకు మంచి గానాన్నీ విద్యార్థులకు నేర్పిస్తూ వారి చేత పటించడం జరిగినది. ప్రతి సంవత్సరం అక్టోబర్ మూడవ శనివారం ప్రపంచగాన దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలియజేశారు.

## వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

**-డాక్టర్ భార్గవరెడ్డి**
**- కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన వైసిపి నాయకులు**



**సత్తెనపల్లి,అక్టోబర్ 18(లక్ష్యం న్యూస్):**
తురకపాలెం గ్రామంలో 46 పైచిలుకు మరణాలపై గుంటూరు కలెక్టర్ గారిని కలిసి వినత పత్రం అందించిన వైయస్ఆర్సీపీ నాయకులు,అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ...తురకపాలెం గ్రామంలో 46 మంది పైచిలుకు మరణించిన ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.
నాలుగు నెలలు గడిచిన తూతూ మంత్రంగా, పై పైన పరీక్షలు నిర్వహిస్తున్నారే గాని,వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఇక ముందు అయినాగ్రామంలో ఒక క్లినిక్ ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి వైద్యం అందించాలని, మరణించిన వారికి నష్టపరిహారం చెల్లించాలని,అలాగే అవయవాలు చెడిపోయి వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వమే బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని, నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామంలో సురక్షిత మంచినీరును అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ మంత్రి అంబటి రాంబాబు , రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం , మాజీ హోమ్ మినిస్టర్ సుచరిత , మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి బాలవజ్రాబాబు, పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని కిరణ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి - ఎంపీ గురుమూర్తి









**లక్ష్యం న్యూస్ (తిరుపతి ):-అక్టోబర్18-**
ఏర్పేడు-వెంకటగిరి జాతీయ రహదారి 565 పై ఏర్పేడు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జ పనులను శనివారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పరిశీలించారు. ఏర్పేడు ఎల్.సి 36 రైల్వే క్రాసింగ్ కారణంగా ఆ రహదారిపై తరచూ ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గుర్తించి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. 2023 లో రూ. 98.76 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం మొదలైనా పనులు ఇంకా నత్తనడకన సాగుతుండటం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ ఐఐటి, ఐజర్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులు, అలాగే వెంకటగిరి, రాపూరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నందున రైల్వే క్రాసింగ్ వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందని పలువురు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడిన ఎంపీ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పూర్తయితే ఏర్పేడు-వెంకటగిరి మార్గంలో వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా, విద్యార్థులు, ప్రయాణికులు, వ్యాపారులు, సరుకు రవాణాకు పెద్ద ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో రైల్వే, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.